


శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్          ఎడిటర్ : గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంథ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయుగలరు


| | | |
|---|---|---|
| సంపుటి : 06 | **నేపథ్యం:** | ఆషాఢ పౌర్ణమి |
| సంచిక : 1 | **శ్రీ సార్ ప్రేమ-వాత్సల్యం-కరుణ గురు పూర్ణిమ ప్రత్యేక సంచిక** | జూలై 13, 2022 |



| | |
|---|---|
| పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | శ్రీ సార్ సాంగత్యం లో బ్రహ్మంగారి మఠం సత్సంగం: ప్రేమ పూర్వక సూచన http://saimastersevatrust.org/Speeches/Milarepa_Foreword.mp3 |



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు




శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

ధ్యాన మూలం - గురుర్ మూర్తి: పూజ మూలం - గురుర్ పాదం |


మంత్ర మూలం - గురుర్ వాక్యం మోక్ష మూలం - గురుర్ కృపా ||




సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

# విషయ సూచిక


| # | విషయం | పేజీ నెంబర్ |
|---|---|---|
| 1 | సంపాదకీయం | 3 |
| 2 | భక్తుల అనుభవాలు | 5 |
| 3 | సార్ లెటర్లు | 28 |
| 4 | నిత్య సత్యులు శ్రీ సార్ | 32 |


## సంపాదకీయం

నారద భక్తి సూత్రాలలో శ్రీ కృష్ణమాచార్యులు గారు “భక్తి స్వరూపం పరమ ప్రేమ” అని ఒక ముఖ్య సూత్రంగా చెప్పి “పరమ ప్రేమ” అంటే ఒకరిపై ప్రేమ, ఒక వస్తువు, సందర్భము కారణము వల్ల ప్రేమ కాక వారి స్వరూపమే ప్రేమ, ఆ పరిధిలో వచ్చిన అందరిపై, అన్ని జీవులపై ఆ ప్రేమ ప్రసరింపబడుతుంది. వారి వారి గుర్తింపు అనుసరించి అనుభవమవుతుంది అని వివరిస్తారు. శ్రీ సార్ లో ఇది ప్రస్ఫుటంగా కనపడుతుంది.

శ్రీ సార్ పరిధిలో కి వచ్చిన వారి అందరి సమస్యలను, భాధ్యతలను, కర్తవ్యాలను కుడా తనవిగా భావించడం, స్వీకరించడం, వారి సత్సంగ బలంతో, సాంగత్యం తో సులభంగా పరిష్కరించడం, అందరూ శ్రీ వెంకయ్య స్వామి వారికి నివేదించు కొనేలా, వారి కృపతో వానిని సులభంగా పరిష్కరించు కొనేలా చేయటం అందరికి అనుభవైక వైద్యం.

మనతో పాటు శ్రీ సార్ కూడా ఉన్నారు, భాద్యత శ్రీ సార్ ది అనే విశ్వాసం ఎంతో సులభంగా అందరికి కలిగేది. దీనికి కారణం శ్రీ సార్ మనకై వెచ్చించే సమయము, ఆప్యాయంగా పలకరించి మన సమస్యలను వినటము, **వాని పరిష్కార మార్గాలు సూచించటం మాత్రమే కాక, ఆ పరిష్కార మార్గంలో పొడుగునా చేయి పట్టుకుని నడిపించటం, ఆ పరిష్కారం ఒక దివ్యానుభవంలా మనకు స్వామి కృపగా అనుభవమయ్యేలా చేయటం**. ఈ నడకలో అలసట లేక శ్రీ సార్ సాంగత్యం, వెంకయ్య స్వామి అద్భుత లీలల శ్రవణం, ఆ మహనీయుల సామర్ధ్యాలపై భరోసా, (మన రడీనెస్ ఉంటే) పరిస్థితులు, వ్యక్తులు - విశ్వము అంత వారి సంకల్ప ప్రకారమే రెస్పాండ్ అవుతుంది, మాట వింటుంది అన్న దివ్య లీలల రుచి కలిగే అనుభవాల మాలికగా ప్రసాదించటం ఎంతటి భాగ్యము, అదృష్టము.

శ్రీ స్వామి, సార్ తో మనకు గల అనుభవం వ్యక్తమయ్యే రీతులలో

i) భౌతికంగా మనతో సమయము వెచ్చించటం, మన సమస్యలను ఓరిమితో వినటం, పరిష్కారాలు సూచించటం (ప్రేమ),

ii) ఆ సమస్యలను పరిష్కరించుట లో మన కంటే, మన తల్లి దండ్రుల కంటే శ్రద్ధ వహించి మనను పరిష్కార మార్గంలో నయన - భయాన తోడుండి నడిపించటం (వాత్సల్యము),

iii) ఆ సమస్యలు, అవసరాలు, కోరికలు అసాధ్యముగా ఉన్నా, కనిపించినా శ్రీ సార్ దివ్య స్థితితో, లీలగా పరిష్కరించటం, తీర్చటం (కరుణ) కనపడతాయి.


## భక్తుల అనుభవాలు

శ్రీ సార్ ప్రేమ, వాత్సల్యం, కరుణకు మచ్చుతునకలైన సన్నివేశాలను సాయి ఇలా పంచుకుంటున్నాడు:

శ్రీ సార్ పెద్దగ పరిచయం లేని సమయంలో సాయి తన డైలీ రొటీన్ వ్రాస్తూ శ్రీ సార్ తో తనకు మనసు దైవంపై లగ్నం చేయటంలో వచ్చే ఇబ్బందులను వ్రాసేవాడు. శ్రీ సార్ ఎంతో సమయం కేటాయించి స్వామిపై విశ్వాసంతో వానిని ఎలా అధిగమించాలో చెప్పి చేయించేవారు. ఉదా: ఒక సందర్భంలో ప్రతి చిన్న విషయానికి అతిగా ఆలోచించే ఈ నిర్ణయం తీసుకున్న తరువాత








బాధ పడేవాడిని. శ్రీ సార్ కు casual గా చెబితే "స్వామికే చెప్పుకో : శ్రీ స్వామి "మొదటి ఆలోచన మీరు ఏది పెడితే అది మీ సంకల్పంగా భావిస్తాను" అని. స్వామి పై భారం వేసి స్వామి First Thought ఏది ఇస్తే అది శ్రీ స్వామి సంకల్పంగా నిర్ణయం తీసేసుకో - స్వామిదే భాద్యత అని చెప్పారు. శ్రీ సార్ సూచన (సంకల్పబలమో - అప్పటికి తెలియకున్నా) చాలా తేలిక చేసింది. నాలో చక్కటి మార్పు, స్వామిపై విశ్వాసము కలిగించింది. శ్రీ సార్ పరమ ప్రేమతో మన సమస్యలను, మనం చెప్పకనే తనవిగా భావించి పరిష్కరించటానికి, సార్ స్వామి సన్నిధి కి రప్పించుటకు ఇది ఒక నాంది అనుభవము.

చిత్రంగా G.E, Bangalore లో జాబు చేస్తున్న నన్ను శ్రీ స్వామి సన్నిధికి గొలగమూడి రప్పించే పరిస్థితులు కల్పించటమే కాక ఆ తరువాత నా చదువు, ఉద్యోగము, నివాసము, వివాహము, భవిష్యత్తు మొదలగు అన్ని విషయాలలో శ్రీ సార్ తీసుకున్న శ్రద్ధ, చూపిన కృప శ్రీ సార్ పై ఆధారపడిన వారిపై వారి వాత్సల్యాన్ని తెలుపుతాయి. మనకంటే ముందే శ్రీ సార్ మన గూర్చి ఆలోచిస్తారు, ఆవసరమైనది చేస్తారు, చేయిస్తారు అని తెలుపుతాయి ఆ అనుభవాలు.

శ్రీ సార్ సూచించిన రీతి నడువ యత్తిస్తూ ఉంటే మనకు వచ్చే బాహ్య అంతర ఇబ్బందులను వారి దివ్య శక్తీ తో పరిష్కరిమ్చడంలో శ్రీ సార్ కరుణ కనబడుతుంది. శ్రీ సార్ లెక్చరర్ జాబ్ గవర్నమెంట్ కాలేజీ లో చేయటాన్నే ప్రోత్సహించటంతో IIST, Trivendrum లో అసిస్టెంట్ ప్రొఫెసర్ జాబ్ లో జాయిన్ కావటం జరిగింది. కానీ గొలగమూడి కి, శ్రీ సార్ సన్నిధికి దగ్గరగా ఉన్న కాలేజీ అయితే బాగుంటుంది అని, దగ్గర గా వచ్చేట్టు చడండి సార్ అని చెప్పుకునే వాడిని. చిత్రమైన రీతి అవకాశము కల్పించి IIT Tirupati లో జాబ్ వచ్చేట్టు చేసి శ్రీ సార్ సమాధి ముందే ఇచ్చట స్థిర పరచిన అనంత కరుణామయులు శ్రీ సార్.

ప్రసాద్ ఇలా చెపుతున్నాడు :

సార్ ప్రేమ, వాత్సల్యం వర్ణనాతీతం. మచ్చుకు (గుర్తు ఉన్నవాటిలో) కొన్ని:

1. ప్రసాద్ బెంగళూరు లో ఒక రాత్రి ఆహారం  ఎక్కువగా తినటం  వలన తరువాత రోజు ఉదయం బాగా మత్తు గా ఉండి పారాయణ సరిగ్గా చెయ్యలేదు. నియమం ప్రకారం గుడిలో ఉన్నప్పుడు సాయి చేత సార్ గొలగమూడి నుండి ఫోన్ చేయించారు. సార్ కి ప్రసాద్ ఎక్కువగా తిన్న ఆహారం గురించి చెపితే సార్ కోపంగా "నువ్వేమో ఆలా చెయ్యి,

ఇక్కడ నేను నీకు పెళ్లి సంబంధాలు చూడాలా?" అని అన్నారు. అంటే ప్రసాద్ కోసం సార్ పెళ్లి సంబంధాలు చూడటం ఎంతటి కరుణో కదా!

2. ప్రసాద్ కి పెళ్లి అయినా తర్వాత కొన్ని నెలలకు ఫోన్ చేసి "అమ్మాయికి ప్రెగ్నెన్సీ కంఫర్మ్ అయ్యిందా?" అని అడిగారు. ప్రసాద్ అవలేదంటే సార్ ప్రసాద్ కు ధైర్యం చెప్పి అవుతుందిలే అని చెప్పారు. సార్ ఆశీర్వాదం వలన కొద్ది కాలంలోనే ప్రసాద్, నాగలక్ష్మికి ఒక పిల్లవాడు పుట్టాడు.

శ్రీ రామకృష్ణభట్టు ఇలా చెపుతున్నాడు :


సార్ తనను ఆశ్రయించిన వారిపై చూపించే వాత్సల్యం, తల్లిదండ్రులు తమ బిడ్డలపై చూపించే ప్రేమా వాత్సల్యాలకు ఏ మాత్రం తగ్గకుండా, ఒక్కోసారి ఇంకా ఎంతో ఎక్కువగా ఉండేది. 2015 సం|| లో నా నుదిటి మీద, కుడి ప్రక్కన పెద్ద బొప్పి కట్టి ఉండేది. అది అప్పటికే కొన్ని సంవత్సరాలుగా పెరుగుతూ వచ్చింది. అది కొంచెం అందవికారంగా ఉన్నా, నేను పెద్దగా పట్టించుకునే వాణ్ని కాదు. ఇంట్లో మా నాన్నగారు చెప్పినా, ఆ బొప్పి వల్ల ముఖం అందం పోతోంది అన్నా నేను పట్టించుకోలేదు.

సార్ bed ridden అయిన తర్వాత ఒక్కోసారి సాయంత్రం పూట సార్ కి భక్తులందరూ స్నానం చేయించిన తర్వాత, కొంచెం fresh air తగలడం కోసం సార్ వాళ్ళ ఇంటికీ, సాయిమాష్టరు నిలయంకీ మధ్యలో ఉండే

జాగాలో కొంచెం సేపు walker తో నడిపించడం గాని, wheel chair లో తిప్పడం గాని చేసేవాళ్ళు.  2015 లో ఒక సాయంత్రం అలాగే సార్ కి స్నానం చేయించిన తర్వాత వీల్ చైర్ లో తిప్పుతూ ఈశాన్యం వైపు ఖాళీ ప్రదేశం లో ఆపి సార్ ముందు కూర్చున్నాను.  ఆ అందమైన, ప్రశాంతమైన సాయంత్రపు గాలి లో సార్ పాదాల వద్ద కూర్చుని, సార్ ని తదేకంగా చూస్తూ ఉండిపోయాను.  అప్పుడు సార్ ప్రేమగా నవ్వుతూ ఏమిటి (ఏమి కావాలి అన్నట్లు) అడిగారు. నాకు ఏమీ అడగాలి అనిపించక 'ఏమి లేదు' సార్ అన్నాను. అప్పుడు సార్ మరింత ఆప్యాయంగా నా ముఖంలోకి చూస్తూ నుదిటి మీద ఆ బొప్పి ఏమిటి అని అడిగారు.  అది చాల సంవత్సరాలుగా ఉంది అని, దాని వల్ల పెద్దగా ఇబ్బంది లేదు అని చెప్పాను. అప్పుడు సార్ డాక్టర్ కి చూపించావా అని విచారించి, డాక్టర్ కి చూపమన్నారు.  ఇక తప్పక డాక్టర్ దగ్గరకు వెళ్ళితే, పరీక్షించి, దాని వల్ల ఇబ్బంది లేదు అనీ, కానీ అది పోవాలి అంటే ఆపరేషన్ ఒక్కటే మార్గమని చెప్పారు. అప్పుడు సార్ ని అడిగితే చేయించుకోమన్నారు.  మాములుగా నాకు ఇంజక్షన్ అంటేనే ఇష్టం ఉండదు. అట్లాంటిది ఆపరేషన్ కోసం వాళ్ళు ఆ green dress వేసి operation theatre లో కి తీసుకు వెళ్ళాక, ఆ వాతావరణం చూసి భయం వేసి పారిపోదాం అనుకున్నాను. కానీ సార్








చెప్పారు అన్న ఒకే ఒక్క కారణంగా సార్ మీద భారం వేసి నామస్మరణ చేస్తూ ఉండిపోయాను. కొద్ది సేపట్లో డాక్టర్ వచ్చి చకచకా minor surgery చేసేసి అరగంట లో ఇంటికి పంపి వేశారు. ఇప్పడు చూద్దామన్నా నా నుదిటి మీద ఆ బొప్పి కానీ, మచ్చ గానీ కనిపించవు. అట్లా నా ముఖం మళ్ళీ మాములుగా అందంగా ఉండేలా సార్ చేసారు. ఈ విధంగా సార్ తమ దగ్గరకు వచ్చే ప్రతి ఒక్కరి బాగోగులు విచారించి, ఎంతో ప్రేమతో, వాత్సల్యంతో కన్న తండ్రి వలే కాపాడి కనిపెట్టి ఉండేవాళ్ళు .

సార్ యొక్క అపారమైన ప్రేమ, కరుణ వ్యక్తమైన మరొక సందర్భం ఏమిటంటే... నేను సార్ దగ్గరకు వచ్చే మొదటి రోజుల్లో 'సార్ నన్ను ఎప్పుడూ పేరు పెట్టి పిలవలేదు, సార్ కి నా పేరు తెలుసో లేదో' అనుకునేవాణ్ణి. ఈ అనుమానం నాలోనే ఉండి పోయింది కానీ నేను ఎవరితో చెప్పలేదు. ఒక రోజు సార్ దగ్గరకు వెళ్ళేసరికి సార్ మంచం మీద కూర్చుని ఏదో పని చేసుకుంటున్న వారల్లా నన్ను చూసి "బట్టు అన్నం తిన్నాడా?" అని అడిగి మళ్ళీ నవ్వుతూ "ఆ.. బట్టు అంటే నువ్వే కదూ" అన్నారు. ఇది ఎంతో చిన్న విషయంలా అనిపించినా ఇందులో సార్ యొక్క సర్వజ్ఞత్వం, సర్వవ్యాపకత్వం, సర్వసమర్థతల తో పాటుగా సార్ యొక్క అవ్యాజనీయమైన ప్రేమ, కరుణ స్పష్టంగా కనిపిస్తాయి.

మహేష్ గారు ఇలా చెపుతున్నారు:

నా పేరు మహేష్. మాది అనంతపురం. నేను మొదటిసారిగా 2003 డిసెంబర్లో గొలగమూడి భగవాన్ శ్రీ శ్రీ వెంకయ్య స్వామి వారిని దర్శించుకున్నాను. అదేనా ప్రదర్శనం. నేను నా సొంత తమ్ముడు బాలాజీ మరియు మా మేనమామ వేణుగోపాల్ రాజుగారు తో కలసి గొలగమూడికి వచ్చాం. అప్పటి వరకు నాకు గొలగముడి ఎక్కడుందో తెలియదు. నాకు వరుసకు అన్నయ్య ఉపేంద్ర శేషసాయి రాజుగారు అవధూత లీల పుస్తకం ఇచ్చి ఇది పారాయణం చేస్తే వెంకయ్య స్వామి వారి ఇంటికి వచ్చి భోజనం చేస్తారు. ఈయన చాలా గొప్పోడు అని చెప్పారు. అప్పుడు నేను అనుకోని సంఘటనలో ఇరుక్కుని ఉద్యోగం లో సస్పెన్షన్ లో ఉన్నాను. వెంటనే నాకు ఒక మంచి అభిప్రాయం ఏర్పడింది. వెంకయ్య స్వామి వారి ఫోటో చూడగానే నాకు ఒక నమ్మకం ఏర్పడింది. ఆయనకు మాల వేసుకుంటారని, దీక్ష చెస్తారనీ కూడా నాకు తెలియదు. కానీ నేను ఇక్కడ తెల్ల దుస్తులు ధరించి ఇది వెంకయ్య స్వామి మాల అని బాబా డాలర్స్ తులసి పూసల దండలో వేసుకొని మూడు సప్తహాలుగా పారాయణ చేసి అనగా 21 రోజుల దీక్ష చేసి గొలగమూడి కొచ్చాం. అది డిసెంబర్ నెల 2003 సంవత్సరం ముక్కోటి ఏకాదశి. అక్కడ అలా జరుగుతుందని మాకు తెలియదు.

అనుకోకుండా ముక్కోటి ఏకాదశి కి హాజరయ్యాము. అక్కడ అందరూ కాషాయ వస్త్రాలు ధరించి ఉన్నారు. అది వెంకయ్య స్వామివారి మాల అని చెప్పారు. మేము గొలగమూడి చేరగానే అకామిడేషన్ కై రూమ్ తీసుకున్నాము. అప్పుడు ఆఫీసు రూమ్ పై మాత్రమే రూములు ఉన్నాయి. మరెక్కడా లేవు. ఆ పైకి మెట్లు దాదాపు 25 ఉంటాయి. మా మామగారికి గతంలో పెరాల్సిస్ వచ్చి అప్పుడే కోలుకున్నారు. కొంత దూరం నడువ గలరు. కానీ మెట్లు ఎక్కడం ఇబ్బందే. మేమేమీ గమనించకుండా ముగ్గురం ఆఫీస్ పైన ఉన్న గదిలోకి వెళ్ళాము. మెట్లపై గదిలో వచ్చిన తర్వాత మా మామగారు నాతో “అరే! నేను మెట్లు ఎక్కలేని వాడిని, అన్ని మెట్లు ఏ సపోర్టు లేకుండా పైకి ఎక్కగలిగాను?” అన్నారు. నేను నిజమా! మామ అన్న. అవునురా ఇప్పుడు చూపిస్తాం! అని చెప్పి వెంటనే వచ్చి ఆ మెట్లు దిగి సాధారణంగా పైకి ఎక్క గలిగాడు. అది చూసి ఆశ్చర్యంలో మునిగిపోయాము! ఇది ఒక అద్భుతమైన లీల. ఎందుకంటే నేను మొట్టమొదటిసారిగా అవధూత లీల మూడు సార్లు పారాయణం చేశాను. అదే మూడు సప్తాహలుగా ఆ పుస్తకంలో ఉన్న అన్నీ చదివి “ఒకటి జరిగి ఉంటే, వంద రాసి ఉంటారు! ఇవన్నీ కల్పితాలు” అని అనుకున్నాను. కానీ ఈ లీల చూసి చాలా సంతోషించాను. అది మొట్టమొదటిసారిగా జరిగిన

లీల. అప్పుడు మా మామగారు చెప్పారు "ఒరేయ్ నాకు మొన్నటి రాత్రి కల వచ్చింది. ఆ కలలో నేనొక మిద్దెపై ఉన్నాను. ఒక విమానం నన్ను తరుముకుంటూ వచ్చింది. ఆ విమానంలోని వారందరూ గొడ్డలి కొడవలి ఈటెలు మున్నగు మారణాయుధాలతో కనిపిస్తూ నా మీదకు విసిరారు. అప్పుడు నేను ధైర్యంగా నాకేమీ వెంకయ్య స్వామి వారు ఉన్నారన్నాను. వెంటనే శ్రీ వెంకయ్య స్వామి వారు నా పక్కనే నిల్చుకొని పొడుగాటి కర్ర పట్టుకుని ఉన్నారు. నాపై విసురుతున్న ఆ ఆయుధాలు నన్ను ఏమి చేయలేదు. ఆ విమానం లోని వారందరూ శ్రీ స్వామి వారిని చూడగానే భయపడి వెళ్లిపోయారు. నేను సంతోషంగా కిందికి వచ్చాను. ఈ కలవచ్చినప్పటి నుండి నా ఆరోగ్యం బాగుందన్నారు." అప్పటి నుండి వారు మరణించేదాకా అనగా దాదాపు ఎనిమిది సంవత్సరాలు బాగా నడుస్తున్నాడు. ఆరోగ్యంగానే ఉన్నారు. సునాయాస మరణం కూడా పొందారు. జై సద్గురు రాయా !

విశ్వాసము లేని వారికి కూడా అద్భుత అనుభవాలను ప్రసాదించి భక్తి బీజాలను నాటటం శ్రీ స్వామి వారికే చెల్లుతుంది.

🙏🙏🙏

2003 లో అవధూత లీల పుస్తకం చదివి అందులో భిక్షాటన గురించి తెలుసుకొని భిక్షాటనకు మేము కూడా వెళ్లదలచి గొలగమూడిలో విచారించాను. అప్పుడు మాకు తెలియని వ్యక్తి ఇక్కడ బొమ్మవరం వెంకటేష్ రెడ్డి అనే వ్యక్తి ప్రతిరోజు భిక్షాటనకి వెళ్లి వస్తారు, అని చెప్తుండగానే వారు ఆలయ ముఖ ద్వారం ముందు క్యారియర్ పట్టుకొని స్వామికి దండం పెట్టుకుంటూ కనిపించాడు. అదిగో వారే బొమ్మవరం వెంకటేష్ అంటూ చూపించారా ఆయన. మేం వెళ్లి ఆయనను కలుసుకున్నాం. ఆయనతో పాటు బిక్షాటన చేశాము. నేను, మా మేనమామ గారు ఆ క్యారియర్ మోస్తూ కొన్ని ఇళ్లలో భిక్ష స్వీకరించాం. మాతో పాటు మరో ఇద్దరు వచ్చారు. వాళ్ళిద్దరూ మామా అల్లుళ్లు. వారిలో ఒకరిది పాలకొల్లు. వీరు లాయర్ ఆయన కూతుర్ని లాయర్ చేసుకున్నారు. ఆ మామ అల్లుళ్లు ఇద్దరు కలిసి వచ్చారు. నేను వారిని ప్రశ్నించాను, మీకు ఏమైనా అనుభవాలు జరిగాయా ? అని అప్పుడు వారు అవునన్నారు. నేను అడిగా ఏమి జరిగిందని..?

అల్లుడు ఇలా చెప్పారు: “నాకు పెళ్లి అయిన తర్వాత ఒక అమ్మాయి కలిగింది. ఆమె పుట్టిన మూడు నెలలకు నా భార్యకు బ్రెయిన్ ట్యూమర్ వచ్చి మెడ సొట్ట పోయి ఎవరిని గుర్తించలేదు. అంతేకాదు మలమూత్రాలు తన

ప్రమేయం లేకుండా పోతున్నాయి. అట్లాంటి పరిస్థితుల్లో మేము హైదరాబాద్ కి వెళ్లి అక్కడ అడ్మిట్ చేశాం. కిమ్స్ హాస్పిటల్ లో ఒక సంవత్సరం ఉండి, ఒక ఆపరేషన్ కూడా చేశారు. ప్రయోజనం లేకపోయింది. అటు తర్వాత మద్రాస్ లో ఒక సంవత్సరం ఉంచాం. అక్కడ చివరకు ఆపరేషన్ చేశారు. ఏమాత్రం గుణం కనిపించలేదు. నిరాశతో ఇంటికి తీసుకువచ్చాము. మా మామగారికి శ్రీ గొలగమూడి వెంకయ్య స్వామి వారి గురించి ఎవరో చెప్పగా విన్నారు. అప్పుడు వీరు “నేను ఈమెను గొలగమూడి తీసుకెళ్తానని సిద్ధమయ్యారు”. ఆ ఊరంతా అన్నారు. లక్షలు ఖర్చు పెట్టినా మేలు కానిది అక్కడ తీసుకెళ్తే మేలు అవుతుందా? మందు మాకు లేకనే....? మంత్రాలకు చింతకాయలు రాలుతాయా? అన్నారు. ఆ మాటలేవీ పట్టించుకోకుండా మా మామగారు నా భార్యను గొలగమూడికి తీసుకెళ్లారు. ఆమెను వీపు మీద మోసుకుని గుడి చుట్టూ ప్రదక్షిణ చేశారు. అలాంటి పరిస్థితులో మలమూత్ర విసర్జనలు జరిగేవి. అప్పుడు ఆమె రూం లోకి తీసుకెళ్లి స్నానం చేయించి, మరల మరల అదే విధంగా చేసేవారు. అలా నలభై ఒక్క రోజు ప్రదక్షిణలు చేయడానికి దాదాపు నాలుగు నెలలు పట్టింది. ఒక రూము తీసుకొని సామానంత తెచ్చుకొని అక్కడే వండుకుంటూ చాలా అవస్థలు పడ్డాడు. కానీ నాలుగు నెలల తర్వాత 41

రోజు ప్రదక్షిణ కంప్లీట్ అయ్యాయి. అప్పుడు నా భార్యకు సొట్ట బోయిన మెడ కాస్త మామూలుగా వచ్చింది. తిన్నగా గోడ పట్టుకుని నిల్చుకుంటున్నది. మనుషుల మీద ధ్యాస, మన లోకానికి వచ్చింది. కొన్ని రోజుల్లో నిదానంగా నడుస్తూ మామూలుగా నడవసాగింది. ఆ తర్వాత మామూలు మనిషి అయింది. మా సంతోషాలకు అవధులు లేకుండా పోయాయి. అలా నా భార్యను శ్రీ స్వామి వారు బతికించారు. తర్వాత 8 సంవత్సరాలకు నాకు కొడుకు కూడా పుట్టాడు." అని వారు చెప్పారు. నేను ఇంత జరిగిందా? ఇదంతా నిజమా? అని అడిగాను. అవునండి మా భార్య పిల్లలు కూడా ఇక్కడికి వచ్చారు. మీకు చూపిస్తాను అన్నారు. బిక్షాటన అయిన తర్వాత వెళ్ళాము, ఆఫీసు రూమ్ పైన ఉన్న గదులలో నాలుగవ నంబర్లో మేమున్నాము. మా రూమ్ పక్కనే మూడవ నెంబర్ రూమ్ లో వాళ్ళు ఉన్నారు. ఆమెను చూపించారు. ఆమె చాలా అందంగా ఎంతో గంభీరంగా కనిపిస్తోంది. ఆమె తల లో ఎడమవైపు ఆపరేషన్లు చేసినట్టుగా పెద్దగా రెండు గీతలు ఉన్నాయి. అనగా రెండు ఆపరేషన్ చేశారు. ఆ గుర్తులు అలాగే ఉన్నాయి. అప్పుడు ఆ లాయర్ గారు ఇలా అన్నారు "భగవాన్ శ్రీ శ్రీ శ్రీ వెంకయ్య స్వామి వారు నా భార్యని బతికించారు. అంతే కాదు మా కుటుంబాన్ని నిలబెట్టారు. ఆ కృతజ్ఞతతో ఎన్నో అబద్ధాలు చెప్పి

చేసే ఆ లాయర్ వృత్తిని వదిలి వ్యవసాయం చేసుకుంటున్నాను. అని చెప్పారు... నాకు భగవాన్ శ్రీశ్రీశ్రీ వెంకయ్య స్వామి వారు ఈ రెండవ లీలతో నాకు కనువిప్పు కలిగించారు. మొదటి లీల మా మామగారు పెరాలసిస్ అయినా కూడా మెట్లు ఎక్కడం .. రెండవది బ్రెయిన్ ట్యూమర్ గురించి.. నేను అవధూత లీల లోని ఎక్కువశాతం కల్పితాలని అనుకోవడం, లాంటి పరిస్థితి రాకుండా ఈ రెండు భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి వారు నాకు తెలియపరచి నాలో ఆ నమ్మకాన్ని కలిగించిన భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి వారికి ఆజన్మాంతం రుణపడి ఉంటాను.

ఇట్టి దివ్యలీలను ఇప్పటికి మనలో ఎందరికో అనుభవము చేయుచూ దైవం యొక్క ఉనికి, సామర్ధ్యం పై పూర్ణ విశ్వాసాన్ని ప్రసాదించటం - మనచే ధర్మాచరణ చేయించటం మొండి ఎద్దుల సేద్య గాని గా పేరు పొందిన శ్రీ స్వామి వారికి సర్వ సాధారణము.

🙏🙏🙏

నాకు 2003లో భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి వారి ప్రధమ దర్శనం అయింది. 2007 ఆ ప్రాంతంలో అనంతపురం నుండి గొలగమూడికి సైకిల్ యాత్ర చేయాలని నేను నా తమ్ముడి తో సమానులైన మారుతీ ప్రసాద్ ఇద్దరము సైకిల్ యాత్రతో వచ్చాం. మైదుకూరు దాటిన తర్వాత నందిపాడు

గ్రామం వస్తుంది. బద్వేలు కు ఐదు కిలోమీటర్ల దగ్గర .. అది ఒక పెద్ద సర్కిల్ అక్కడనుండి బ్రహ్మంగారి మఠానికి దారి ఉంది. అక్కడ హోటల్స్ చాలా ఉన్నాయి. టీ తాగి వెళదామని అక్కడ ఆగాము. ఆ హోటల్ లో ఒక పెద్ద మనిషి దాదాపుగా 6.2 అడుగుల ఎత్తు బక్కగా వెడల్పుగా తెల్లగా 70 సంవత్సరాల వయసులో ఉన్న ఒక పెద్దమనిషి ఆ హోటల్లో కూర్చున్నారు. మేము సైకిల్ సీటు మీద మెత్తగా ఉండాలని బెడ్షీట్లు వేసుకుని వచ్చాం. ఆ హోటల్ యజమాని ఆ బెడ్ షీట్లు చూసి “మీరు రగ్గుల వ్యాపారస్తులా?” అని అడిగారు. “కాదన్నాము”. “మరి ఏమిటి ఇలా?” అన్నారు. అప్పుడు మేము “వెంకయ్య స్వామికి సైకిల్ యాత్ర వెళ్తున్నాము” అన్నాము. అక్కడున్న పెద్ద మనిషి “ఓ వెంకయ్య స్వామి వద్దకా?” అన్నారు. నేను వెంటనే “మీకు తెలుసా?” అన్నా. ఆయన తెలుసన్నట్లుగా తలూపారు. ఎలా తెలుసు? అని అడిగాను. అప్పుడు చెప్పారు “నా పేరు చిట్టెం నాగిరెడ్డి. మాది బద్వేలు పక్కనే బయకగారి పల్లె. వెంకయ్య స్వామి వారు ఎప్పుడూ పెన్నానది వెంబడి మా ఊరి కి వచ్చేవారు. వారు ఎప్పుడూ ఆ నదిలోనే ఉండేవారు. చాలామంది పిచ్చి అని అనేవారు. అప్పటికి నాకు పెళ్లి అయ్యి 8 సంవత్సరాలు అయింది. కానీ సంతానం లేదు. మా ఊర్లో కొంతమంది వెంకయ్య స్వామి దగ్గరికి వెళ్లి అడిగితే సంతానం ఇస్తారు. ఆయన

గొప్పోడు, మీరు వెళ్ళండి. గొలగమూడిలో  ఉంటారు అని చెప్పగా మేమిద్దరం వెళ్ళాం. గొలగమూడి లో వెంకయ్య స్వామి గారు ఒక చెట్టు కింద కూర్చున్నారు. మేము ఆయన దగ్గరికి వెళ్లి నమస్కరించి చాలాసేపు కూర్చున్నాము. ఆయన ఏవేవో భంగిమలు చేస్తూ ఆకాశం వైపు చూస్తూ చేతుల్ని అలా ఇలా తిప్పుతూ నేల మీద ఏవేవో గీతలు గీస్తూ చాలాసేపు మమ్మల్ని పలకరించలేదు. అటు తర్వాత ఆయన “ఎవరు అయ్యా మీరు?” అని అడిగారు. స్వామి మాకు సంతానం లేదు. మీరు ఇవ్వగలరని మీ దగ్గరకు వచ్చామన్నారు. అప్పుడు స్వామి వారు అబ్బో అవన్నీ నాకు తెలీదు, మీరు ఎవరు అనుకోని వచ్చారు? ఏమో నేనంతటోడ్ని కాదయ్యా! అన్నారు. “లేదు స్వామి మీరు ఇస్తారని మీపై నమ్మకం తో వచ్చాము” అన్నారు. “అయ్యో అట్లాంటివన్నీ నాకు తెలియదు. అయ్యా నేను దేవుడిని కాదు, ఏమి కాను. నన్ను ఒక పిచ్చోడు ననుకో” అన్నారు. అప్పుడు మేము మీరు దేవుడు. దైవము మాకు తెలియదు. మీరు మాకు సంతానం ఇవ్వాల్సిందే అన్నాము. అలాగే కొంత సేపు ఉండి ఆకాశం వైపు చూస్తూ అయ్యా మీకు సంతానం లేదయ్యా. అయినా వాళ్లు తిరు కొన్ని రావాలయ్యా. చాలా టైం పడుతుందయ్యా అన్నారు. అయినా లేదయ్యో! కష్టమవుతుంది, అన్నారు. ఆ తర్వాత మేము “ఎట్లాగైనా మాకు సంతానం ఇవ్వాల్సిందే స్వామి” అని

పట్టు పట్టి కూర్చున్నాము. అప్పుడు శ్రీ స్వామివారు ఒక అర గంట ఆలోచించి ఏవేవో చేసి అయ్యా ఇద్దరు వస్తున్నారు. కానీ అది నా ప్రమేయం కాదు, కంచి వరదరాజ స్వామి, తిరుమల వెంకటేశ్వర స్వామి వారిద్దరిదీ. “అయ్యో మీరు వాళ్ళ దర్శనానికి వెళ్లి రావాలయ్యా” నీకు ఇద్దరు పిల్లలు కలుగుతారు, అన్నారు. అయినాక మీరు నా దగ్గరికి రావాలి అయ్యో, అన్నారు. శ్రీ స్వామి వారి ఆశీర్వాదం తీసుకుని మేము వచ్చి కంచి వరదరాజ స్వామి దర్శనం చేసుకొని వచ్చాము. నా భార్య గర్భవతి అయింది. కొడుకు పుట్టాడు. అతనికి కంచి రెడ్డి అని పేరు పెట్టారు. అటు తర్వాత తిరుమలకు వెళ్లి వచ్చాము. ఆ తర్వాత గర్భవతి అయింది. కొడుకు పుట్టాడు. వారికి తిరుమల రెడ్డి అని పేరు పెట్టాం. ఆ తర్వాత కృతజ్ఞతాభావంతో వెంకయ్య స్వామివారిని దర్శించాము. వారు ఆశీర్వదించి పంపించారు” అన్నారు. నేను అప్పుడు “వారి వయసెంత? ఏం చేస్తున్నారు? అని అడిగా!”. అప్పుడు వారన్నారు “బద్వేలు దగ్గర్లోనే ఇద్దరూ టీచర్స్ గా పని చేస్తున్నారు. ఒకరికి 32 సంవత్సరాలు, మరొకరికి 30 సంవత్సరాలు” అన్నారు. మేము ఆనందాశ్చర్యాలతో మునిగిపోయాము.

కోరిన వారికీ కొంగు బంగారము అగు శ్రీ స్వామి వారికి నమస్కారములు.

🙏🙏🙏

నేను పోలీస్ డిపార్ట్మెంట్ లో పని చేస్తున్నాను. నేను కానిస్టేబుల్ గా ఉన్నప్పుడు అనగా 2011 న కదిరి సబ్ డివిజన్ లో ఉన్న నల్లచెరువు అనే ఊరు పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్నాను. ఫ్యామిలీ అనంతపూర్ లో ఉంది నేను ఒక్కడే అక్కడ ఉన్నాను. ఆ పోలీస్ స్టేషన్ చాలా పెద్దగా ఉంది అప్ స్టేయర్ లో అకామిడేషన్ ఇచ్చారు నేను అక్కడే ఉన్నాను. ప్రతిరోజూ తెల్లవారుజామునే స్నానం చేసి “అవధూత లీల” పుస్తకం చదవడం నాకు అలవాటు. ఆ విధంగా ఉదయం 7 గంటల వరకు పారాయణ చేసేవాణ్ణి. అప్పుడు మిగిలిన స్టాప్ అందరూ వచ్చేవారు. అందులో ఒక కానిస్టేబుల్ రెడ్డప్ప అని ఉన్నాడు. రోజూ చదువుతూ ఉండటం చూసి “అన్నా! మీరు ఏ పుస్తకం చదువుతున్నారు? ఎవరా స్వామి అన్నారు?”. నేను శ్రీస్వామి వారి గురించి వివరంగా చెప్పాను. ఆ అబ్బాయి చాలా సంతోషించి పుస్తకం అడిగాడు. ఇచ్చాను. ఒకసారి పారాయణ చేశారు. గొలగమూడికి వెళ్లి నాలుగు రోజులు ఉండి వచ్చారు. తర్వాత నేను ట్రాన్స్ఫర్ అయి వచ్చేసాను. ఒకానొక రోజు ఈ రెడ్డప్ప కానిస్టేబుల్ నాకు ఫోన్ చేశారు. అప్పుడు నేను వెంకయ్య స్వామివారి మాల ధరించి ఉన్నాను. అప్పుడు విశేషాలు అడిగాను. వెంటనే ఆ అబ్బాయి “అన్నా! మా అమ్మాయికి డెంగ్యూ ఫీవర్ వచ్చింది. కదిరిలో డాక్టర్లు వెంటనే కర్నూలు తీసుకెళ్లమన్నారు. ప్రస్తుతం

కర్నూల్ లో ఉన్నాము. ప్లేట్లెట్స్ బాగా తగ్గిపోయాయి. నిన్న మధ్యాహ్నం నుండి అమ్మాయికి మెడిసిన్స్ ఇవ్వడానికి నరం దొరకలేదు. ఇప్పటికి దాదాపు ఇరవై నాలుగు గంటలు అయింది. అమ్మాయి పరిస్థితి బాగాలేదు, అన్న! అని చెప్పాడు. నేను వెంటనే వెంకయ్య స్వామి కి మొక్కుకో, తప్పకుండా మేలు చేస్తారు అన్నా. “నేను మొక్కాను నువ్వు కూడా మొక్కు అన్నా!” అన్నారు. నువ్వు ఇచ్చిన పాస్పోర్ట్ సైజ్ ఫోటో కూడా నా దగ్గర ఉంది అన్నాడు. అప్పుడు నేను వెంటనే అయితే ఆ ఫోటో అమ్మాయి తలక్రింద ఉంచు అన్నా. సరే అని ఫోన్ పెట్టేశారు. ఐదు నిమిషాల తర్వాత అబ్బాయి ఫోన్ చేశాడు. “అన్నా! నరం దొరికింది అన్నా! సెలైన్ ఎక్కిస్తున్నారు, అన్నా! అని ఆతృతతో చెబుతున్నాడు. అదంతా స్వామి మహిమలే అన్న ఆ తర్వాత సాయంకాలం లోగా అమ్మాయికి జ్వరం గానీ ప్లేట్లెట్స్ తగ్గడం గాని లేదు. చాలా యాక్టివ్గా తయారైంది. అప్పుడు డాక్టర్లు అన్నారట. అమ్మాయికి  బాగుంది మీరు డిశ్చార్జి అయివెళ్ళి పోవచ్చు, అన్నారు. అప్పుడు ఈ రెడ్డప్ప సార్ నేను రేపటి వరకు ఉంటాను, ఈ రోజు డిశ్చార్జ్ కాను, అని అడిగారట. డాక్టర్ల ఒప్పుకొని మరునాటి ఉదయం డిశ్చార్జ్ చేశారు. ఆ అబ్బాయి తర్వాత కనిపించి కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

ఇలాంటి అద్భుతమైన లీలలు చేసి న మహానుభావుడైన శ్రీ వెంకయ్య స్వామి వారు లక్షలాది మందిని కాపాడారు, వారికి నా శత సహస్ర కోటి వందనాలు.

🙏🙏🙏


సేకరణ : అల్లూ భాస్కర రెడ్డి గారి విశిష్ట సత్సంగం నుండి

శ్రీమతి మేదర మెట్ల గిరిజమ్మ గారి స్వగ్రామం రాజ పద్మాపురం. అనగా భగవాన్ శ్రీశ్రీశ్రీ వెంకయ్య స్వామి వారి చెల్లెలు మంగమ్మ గారి ఊరు. ఈ గిరిజమ్మ తండ్రి గారి పేరు వేలూరు సుబ్రహ్మణ్యం నాయుడు. ఈ సుబ్రహ్మణ్యం గారిని శ్రీ పెసల సుబ్బరామయ్య మాస్టర్ గారు అవధూత లీల గ్రంథములో పరిచయం చేశారు. వీరు భగవాన్ శ్రీ శ్రీ వెంకయ్య స్వామి వారి వెంట ఎప్పుడూ తిరిగేవాడు.


వీరి గురించి గిరిజమ్మ గారిలా చెప్పారు. మా నాన్న చిన్నతనం 10 సంవత్సరాలు వయసు ఉన్నప్పుడునుండి నెల్లూరు దగ్గర మైకా గనిలో పనిచేసేవారు. వివాహమైయిన తర్వాత ఒక సంవత్సరం స్వగ్రామమైన రాజ పద్మాపురం తిరిగి వచ్చారు. భగవాన్ శ్రీశ్రీశ్రీ వెంకయ్య స్వామి గారు పెంచలకోన నుండి మదరాసుకు, అక్కడినుండి కంచి వరదరాజ స్వామి దేవాలయానికి వచ్చినప్పుడు, రాజ పద్మాపురం గ్రామ ప్రజలు శ్రీ స్వామివారిని


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

చూసి ఓ పిచ్చి వెంకయ్య ఇక్కడున్నావా? అని, మీ వాళ్లంతా బాధపడుతున్నారు, రా అని రాజ పద్మాపురం పిలుచుకొచ్చారు. అప్పుడు ఆ ఊరు వారంతా వెంకయ్య స్వామి వారు మహిమాన్వితులని గుర్తించారు.

వారిలో ఈ వేలూరు సుబ్రహ్మణ్యం గారు ఒకరు. వారికి చాలా కాలం సంతానం లేక మొదట ఒక కూతురు పుట్టింది. అమ్మాయి కొంత కాలం వరకు ఉండి చనిపోయింది. ఆ ఊర్లో జ్యోతిష్యం చెప్పాన ఒకరు మీ వంశం నిలవదని జ్యోతిష్యంలో ఉందని చెప్పారు. కానీ వెంకయ్య స్వామి వారిని సంప్రదించి స్వామి మాకు 10 సంవత్సరాల నుండి పిల్లలు లేరు అని అడిగారు. వారు కరుణించి సంతానాన్ని ప్రసాదించారు. అలా శ్రీ వెంకయ్య స్వామి వారి వరప్రసాది ఈ మేదరమెట్ల గిరిజమ్మ గారు. ఈమె పుట్టిన తర్వాత ఆ ఊరి సిద్ధాంతి దగ్గరకు వెళ్లి ఆమె జాతకం రాయమన్నారు సుబ్రహ్మణ్యం గారు. అప్పుడు ఆ సిద్ధాంతి గారు అన్నారు ఆమె బతికిన తర్వాత చూద్దాంలే అని ఎందుకంటే వాళ్లకు వంశం నిలవదని ఆ జ్యోతిష్యంలో ఉందని ఇంతకు మునుపే చెప్పారు కాబట్టి. అయినా వీరు స్వామి మీద భారమేసి స్వామి దగ్గరికి వెళ్లి మరల అడిగారు. స్వామి మా అమ్మాయి పరిస్థితి ఏమి? జ్యోతిష్యుడు ఈ అమ్మాయి బ్రతకదు అంటున్నారు, మీరే ఏదైనా చేయాలి అని చెప్పారు. అప్పుడు శ్రీ వెంకయ్య

స్వామి వారు వేలిముద్రలు వేసి కొన్ని కాగితాలు ఇచ్చారు. అమ్మ ఇవి అమ్మాయి తలకిందుగా ఒకటి, వాకిలికొకటి, ఇంట్లో ఒకటి ఇలా ఉంచమన్నారు వారు. అదే విధంగా చేశారు. ఎప్పుడైనా తలకింద ఉన్న ఆ వేలిముద్రల కాగితం తీసి పక్కన ఉంచితే ఆ అమ్మాయికి భయము ఆందోళన చెంది ఏవేవో అరిచేది. అప్పుడు ఆ వేలిముద్రల కాగితం పెడితేనే మామూలుగా ఉండేది. తర్వాత శ్రీ స్వామివారి ఆశీర్వాదం తీసుకొని ఇంకేం పర్వాలేదు అమ్మ, అమ్మాయికి ఏం కాదని చెప్పారు. అప్పటినుంచి ఆమె ఏ ఇబ్బంది లేకుండా పెరిగి పెద్దదయింది.

ఆమెకు వివాహం చేయాలన్న సంకల్పంతో వారి తండ్రిగారైన వేలూరు సుబ్రహ్మణ్యం గారు, వెంకయ్యస్వామి తో "స్వామి! అమ్మాయి పెళ్లి చేయాలంటే ", "అయ్యో! నువ్వు ఇక్కడ ఉండకూడదు. తలుపూరు కెళితే అక్కడ లక్షలు వస్తాయి. నీకు అక్కడ స్థలం చూపిస్తాను కోట్లు వస్తాయి. అక్కడ ఒక మంచి సంబంధం ఉంది. ఆ సంబంధం చేసుకుంటే బాగుంటుంది, నీకు చూపిస్తాను, రా అయ్యా! తలుపూరుకు రా!" అని ఆయన వెంట తీసుకెళ్లారు. ఈయన పొదలకూరు దాకా వెళ్లే దాకా ఆలోచించారు. తలుపూరులో అందరూ బంధువులే! ఈ పిచ్చి వెంకయ్య తో ఉంటున్నాడు అని అందరూ హేళన చేస్తారు. పిచ్చి వెంకయ్యతో స్నేహం

చేశాడు అని అందరూ నవ్వుకుంటారని, స్వామి పొదలకూరులో నాకు పనుంది, వెళ్ళొస్తాను, మళ్ళీ వస్తానని చెప్పారు. అప్పుడు శ్రీ స్వామి వారు అయ్యా నువ్వు పోతే మళ్లా రావు, నువ్వు తలుపూరు చేరితే కోటీశ్వరుడు అవుతావు. అక్కడ సంబంధం చూస్తే అమ్మాయి బాగుంటుంది. నువ్వు వేరే సంబంధం చూడొద్దు, అయ్యా ఆమెకు ఐదోతనం తక్కువ ఉంటుంది అని ఎంత చెప్పినా వారి మాట వినకుండా పొదలకూరులో బస్సు దిగి వెళ్ళిపోయారు.

వారు అటు తర్వాత జరిగినది ఇలా చెప్పారు: రాజ పద్మాపురంలో నాకు 10 ఎకరాల భూమి ఉంది. ఆ భూమిలో దండిగా నీళ్లు పడ్డాయి. “ఆ భూమి నువ్వు ఎటువంటి పరిస్థితులలో కూడా అమ్మదయ్యా, అది అమ్మితే నష్టపోతారు, అన్నారు.” శ్రీ వెంకయ్య స్వామి వారు. ఆ పొలం కాజేయాలని చాలామంది ఆ పొలంపై కన్నేశారు. ఆ ఊర్లో ఒకరు అయ్యా మీ అమ్మాయిని మేము చేసుకుంటాము, మాకు ఆ పొలం ఇచ్చేయి అన్నారు. ఎట్లా మీకున్నట్లే కదా, మీకు ఉన్నది ఒకే అమ్మాయి కదా, అని మాయమాటలు చెప్పి ఆ పొలం కాజేశారు. తర్వాత మోసమని తెలిసి ఏమి చేయలేకపోయారు సుబ్రహ్మణ్యం గారు. ఇలా వారి అమ్మాయి ఈ గిరిజమ్మ గారికి శ్రీ స్వామి వారు చెప్పిన సంబంధం కాక వేరే సంబంధం తెచ్చారు.

ఆమెకు ఇద్దరు బిడ్డల సంతానం కలిగిన తర్వాత భర్త ఎటో వెళ్లిపోయారు. చాలా కాలానికి తిరిగి వచ్చారు. అప్పుడు ఇద్దరు అన్యోన్యంగా గడిపారు. రెండు సంవత్సరాలు గడిచిన తర్వాత గిరిజమ్మ భర్త గారు తన బిడ్డ దగ్గరికి వెళ్లి వస్తానని తిరుపతికి వెళ్లారు. ఆరోజు తెల్లవారుజామున గిరిజమ్మ గారికి మెలకువై స్వామి వారు చెప్పారు కదా ! వారు ఎక్కువ రోజులు ఉండరని, ఆయన నేను ఇప్పుడు బాగున్నాము కదా? అని మనసులో అనుకుంటూ అట్లాగే పడుకుంది. నాలుగున్నర, ఐదు గంటల సమయంలో తన కూతురు ఫోన్ చేసి అమ్మ నాన్నకు బాగాలేదు, కొంచెం సీరియస్ గా ఉంది, అని చెప్పారు. ఈమె వెళ్ళిన తర్వాత ఆమె భర్త మరణించడం జరిగింది. శ్రీ స్వామివారి మాట అక్షరాలా నిజమై తీరాల్సిందే.

వేలూరి సుబ్రహ్మణ్యం గారికి శ్రీ స్వామివారు అంటే ఎంతో నమ్మకం కానీ వారు చెప్పిన పని ఏమి చేయలేదట. ఆయనకు ఏదైనా జరగాలని ఉంటే ముందుగానే రాత్రి కలలో వచ్చేది. ఆ పని చేయమని తెలిపేది. వీరు ఆ పని చేసినా చేయకపోయినా కనిపించేది. కలలో ఏదైతే దృశ్యం వచ్చిందో అవన్నీ మరుసటి రోజుకు జరిగేది. ఒకరోజు వెంకయ్య స్వామి వారు ఈ సుబ్రహ్మణ్యానికి ఒక రూపాయి ఇచ్చి, “తిరువళ్లూరులో సాంబ్రాణి హారతి ఇచ్చిరా” అని ఆ రూపాయి ఇచ్చారు. ఆయన హారతి ఇవ్వకుండా అవసరం

నిమిత్తం తులసమ్మ గారికి ఇచ్చారు. ఆ తర్వాత వెంకయ్య స్వామి వారు హారతి వెలిగించావా? అని అడిగారు. వెలిగించానని చెప్పారు. ఆ తర్వాత మరుసటి రోజు కలలోకి వచ్చి “అయ్యా నువ్వు కర్పూరం వెలిగించలేదు, నువ్వు వెలిగించానని చెప్పావు. వెలిగించు అన్నారు స్వామి”. వెంటనే తన అపరాధాన్ని తెలుసుకొని తిరువల్లూరు వీరరాఘవ స్వామి దేవాలయంలో కర్పూరం వెలిగించి క్షమాపణ వేడుకుని తిరిగి వచ్చారు.

అనంత కరుణామయులు శ్రీ స్వామి వారు. సద్గురువు మన కర్మ ఫలం నుండి గట్టు ఎక్కించ టానికి పడే తపన, ప్రయత్నము, వివిధ స్థాయిలలో వారి రక్షణ ఈ అనుభవాలలో ప్రస్ఫుటమౌతున్నాయి.

🙏🙏🙏

## శ్రీ సార్ లెటర్లు

### 18-09-2005 న శ్రీమతి లక్ష్మక్క గారికి, సాయికి: మనకెవ్వరూ లేరనే భావం మనకు రాకూడదు

గొలగమూడి

18-9-05

పూజ్య గురుబంధువులు అయిన శ్రీమతి లక్ష్మిఅక్కగారికి చిరంజీవికి సాయికి శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా ఉండాలని ప్రార్థిస్తూ వ్రాయడం(p.s.r.). అమ్మా మనకున్నంత మంది అండ, ఆపు, ఆప్తులు, మిత్రులు, బంధువులు

మరెవ్వరికి లేరు. ఎందుకిలా చెపుతున్నానంటే... ఆ మహనీయుడు మనవాడే అయి ఉండగా అందరు మనవాళ్ళే. మనకెవ్వరూ లేరనే భావం మనకు రాకూడదు. ఇప్పుడు మనకవసరం లేదు గనుకే అందరికీ దూరం పెట్టారు. మన గురుదేవుడు ఏమారక మన హృదయంలో ఉన్నాడని మనం నిరంతరము ఆయన వైపే చూడాలని వారి ప్రతిరూపాలయిన ఈ ప్రపంచంలోని రూపాలను పట్టించుకోకుండా మెలగాలనేదే వారి సంకల్పం. గనుక మనలను అందరి నుండి దూరం చేసాడు. నాకు ఒక్క బంధువు లేడు, స్నేహితుడు లేడు. నాకు మాత్రం ఎవ్వరూ లేరే అనే భావన లేదు. సాయిమాస్టర్ నిలయంలో తాత నేనిక్కడ ఉండలేను. ఎక్కడికి అయినా వెళ్ళిపోతానని ఆరాధనకు ముందు నెల నుండి నోటీసు ఇచ్చాడు. Ok వెళ్ళండి అన్నాను. మా వాళ్ళు ఆయన పోతే ఎట్లా అని గోల పెడుతుంది. నేను అరిగిపోయిన gramphone రికార్డు లాగా ఆయన పోతే మాస్టర్ ఇంకొకర్ని తెచ్చిపెడుతాడు. ఆయన పోతే ఎట్లా అనేది మనకెందుకు?. సాయిమాస్టర్ నిర్వాహకులు అయిన గురువుగారిది కదా ఆ డ్యూటీ అని చెప్పేవాడిని. అంటే ఆయన మనవాడై ఉండగా వేరే చింత ఎందుకు. మీకు నాకెవ్వరూ లేరనే భావం తీసేసుకోండి. తృప్తి, శాంతి, ఆనందం, హృదయం నిండా నింపుకోండి. అప్పుడు గురుదేవులు ఎంతో సంతోషిస్తాడు.

[redacted] **మీకంటే ముందే మీ గురించి ఆలోచించి ప్లాన్ వేసి ఉంచాను అనడానికి ఎన్ని నిదర్శనాలు ఉన్నాయో.** బెంగుళూరులో సాయి ఆసుపత్రికి పోతే డాక్టర్ లేక AC రూమ్ లో ఉంచారు. తిరిగి వచ్చారు. అప్పుడు మీరు Bangalore లో లేకుంటే సాయి ఏమయ్యేవాడో. ఆ తర్వాత దర్గాస్వామికి, మీవారికి ఫోన్ అందకుండా చేశారు. మిమ్ములను గొలగమూడి తీసుకువచ్చారు. ఫోనులో అందకుండా చేసింది ఎవరు? అంతా చేసేది ఆ మహనీయుడే. ముందుగానే మిమ్ములను బెంగుళూరులో ఉంచాడు. అదొక్కటి చాలు. ఆయన నిరంతరం మన ప్రక్కన మనకంటే జాగ్రతగా హుషారుగా ఉన్నాడు అనేందుకు నిదర్శనం. **ఆ మహనీయుడు ఇంతకు ముందు చేసిన మేలు తలంచుకొని ఎప్పుడూ తృప్తి, శాంతి, ఆనందంగా ఉంటే వారికి ప్రీతి పూర్వకంగా ఆయన కొలువు నర్తకులమైన మనం మన పాత్ర పోషించి వారికి ఆనందం కలిగించినవారము అవుతాము.** ఏది చేసినా, ఏది జరుగుతున్నా అందులో మనం చేయవలసిన కర్తవ్యం క్షుణ్ణంగా చేసి దాని ఫలితం వైపే చూడకుండా ఆనందంగా ఉండమని శ్రీ మాస్టర్ తన ఆచరణ ద్వారా బోధించారు.

శ్రీ స్వామి వారి ఆశీస్సులతో,

పెసల సుబ్బరామయ్య

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

[redacted]

గొలగమూడి, 05-06-2005

Dear Sai!

శ్రీ స్వామివారి దయ వలన నీ చదువు బాగా సాగాలని ప్రార్థిస్తున్నాను. మీ ఎరుక లేకుండా మీ రిజల్యూషన్ లేకుండానే మరలా లక్ష రూపాయలు నెలసరి వడ్డీ ఇచ్చేటట్లు శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ పేరుతో వేశాను. ప్రతి నెలా వచ్చే వడ్డీ మదర్ థెరిసా అనాథాశ్రమానికి ఇవ్వాలనుకున్నాను. రేపు మీరు వచ్చినప్పుడు ఫిక్సిడ్ డిపాజిట్ వేసే ఫారాల మీద అమ్మ సంతకాలు పెట్టాలి.

చూచావా సాయి. **మరో అనాథాశ్రమం కట్టాలంటే అది వీలు కాకుండా మదర్ థెరిసా ఆశ్రమాన్ని అనాథాశ్రమంగా చేశారు. ప్రతిదీ ఇలాగే ఉంటుంది. మన ఇష్టాఇష్టాలు లేకుండా వారు నడిపించినట్లే నడవగలుగుతాము. అయితే ఆ బాట కష్టంగా ఉంటుంది. ఎందుకని? మనకు ఇష్టాఇష్టాలు పోలేదు కనుక. వాటిని ఆ మహనీయుడు వదలకొట్టేంత వరకు విశ్రాంతి లేకుండా వెంటపడుతూ మనలను నడిపిస్తుంటారు. కనుక ఇష్టాయిష్టాలు వదలి వారు నడిపించినట్లు ఆడుతుంటే వారికీ శ్రమ ఉండదు మనకు కష్టం ఉండదు.** అదే అన్నమయ్య పాడిన పాట. ఓ దేవాదిదేవా మా ఆటపాటలతో మిమ్ము మెప్పించవలేనేగానీ మోక్షమిమ్మని మిమ్మడగ తగదు. అంటే అర్థం ఇప్పుడు శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్టు నడిచే తీరు అదే.

నీ చదువులో వారు నిన్ను నడిపించే పద్ధతే అది. నీవు ఏమీ అధైర్యపడకుండా, చింతకు తావివ్వకుండా, Tension లేకుండా నడక సాగించడమే కావలసినది. మనం తప్పు చేయాలన్నా చేయలేము. **ఆ కరుణామయుడు తన నాలుగు చేతులతో మనలను రక్షిస్తుంటాడు.** మిమ్ములను గొలగమూడికి ఈడ్చిన ఆ మహనీయుని సామర్ధ్యము ఏమని చెప్పగలము? నీకు PhD సీటు Roorkee లో వస్తే గొలగమూడికి రాలేవు కదా ! అందుకే మద్రాస్ లో వేయించాడు. ఋణానుబంధాలు తీరాలి. నీటి ఋణం, నిద్ర ఋణం అని ఊరక అనలేదు. అమ్మ ను ఓర్పు వహించి జాగ్రత్తగా దైవ స్మరణ చేయమని చెప్పు. ఎంతో గొప్ప అదృష్టం.

పెసల సుబ్బరామయ్య

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

## నిత్య సత్యులు శ్రీ సార్

ఓం నారాయణ - ఆదినారాయణ

**మదన్ కుమార్, సూళ్ళూరు పేట ఇలా చెబుతున్నారు :**

జూన్ 11వ తేదీ, 2022, శనివారం ఉదయం 11:30 గంటలకు మా నాన్నగారు అనారోగ్య కారణంగా శ్రీ స్వామివారిలో ఐక్యమయ్యారు. నాన్నగారు భౌతికంగా లేరు అన్న ఆలోచన నన్ను శూన్యంలోకి నెట్టి

వేస్తుంది, ఎందుకంటే ఈ ప్రపంచంలో నాకు ఊహ తెలిసినప్పటి నుంచి అపరిమితంగా నేను ఎవరినైనా ప్రేమించానంటే అది మా నాన్నగారినే. ఆయనే నాకు సర్వస్వం నా జీవితంలో ప్రతి సందర్భంలోనూ అంటే చదువు, ఉద్యోగం, పెళ్లి వంటి కీలక సందర్భాలలో నాకు తోడుండి నడిపించారు. ఆయనలోని ఆత్మవిశ్వాసం, పట్టుదల నాకు ఎప్పుడు నాకు గొప్పస్ఫూర్తినిచ్చేవి. ఆయన పక్కనుంటే కొండంత ధైర్యంగా ఉండేది.

మనం జీవితంలో ఎన్నో అనుకుంటాము అన్నీ మనం అనుకున్నట్టు జరగవు కానీ కారణం లేకుండా ఏదీ జరగదు. మా నాన్నగారిని భౌతికంగా దూరం చేయడం కూడా ఆ భగవంతుని ఆటలో భాగమే అనిపిస్తుంది.

**శ్రీ స్వామి వారు నాన్నగారికి ఉత్తమ గతి కలిగించడం:**

నాన్నగారి 13వ రోజు కార్యక్రమం మా సొంత ఊరు తెలుగురాయపురంలో నా చేతుల మీదుగా జరిగింది. ఇంటిలో అన్ని కార్యక్రమాలకి ముందుండి మమ్మల్ని నడిపించే నాన్న లేని లోటు ఈ సమయంలో ఇంకా ఎక్కువగా కనపడింది, అదొక బాధకు మించిన మానసిక స్థితి.

నాటి రోజు నాన్నగారి ఆత్మకు ఉత్తమ గతిని కలిగించమని భగవంతున్ని హృదయపూర్వకంగా ప్రార్థించాను. ఆరోజు రాత్రి శివాలయంలో నిద్ర చేయడానికి మా ఊరికి దగ్గరలో ఉన్న కోటితీర్థం గ్రామం వెళ్లాను. శ్రీ స్వామి వారు తపస్సు చేసిన స్థలంలో నిద్ర చేయడం గొప్ప అనుభూతి. నాన్నగారి

స్మృతులతో, స్వామిని తలుచుకుంటూ నిద్రలోకి జారుకున్నాను. నాటి తెల్లవారుజామున శ్రీ మాస్టర్ గారు, శ్రీ సార్ స్వప్న దర్శనమిచ్చారు. మా ఇంటి మిద్దె పైన శ్రీ మాస్టర్ గారు మరియు శ్రీ సార్ సమాధులు దర్శనమయ్యాయి. మొదట నేను మాస్టర్ గారి సమాధి వద్ద నిలుచుని వారి గొప్పతనం (నాకు తెలిసిన) గురించి మా ఊరి వాళ్లకు చెబుతున్నాను ఆ తరువాత శ్రీ సార్ సమాధికి అభిషేకం చేస్తున్నాను చాలా ఆనందంగానూ, మనసు ఎంతో తేలికగా, గొప్ప తృప్తి, శాంతులతో నిండి ఉంది. వెంటనే మెలుకువ వచ్చింది.

నాన్నగారి కార్యం అయిన రోజునే శ్రీ మాస్టర్, శ్రీ సార్ సమాధులు మా ఇంటి మిద్ది పైన దర్శనం ఇవ్వడం ద్వారా నాన్న గారి ఆత్మకు కచ్చితంగా ఉత్తమ గతిని కలిగించారనిపిస్తుంది. ఈ స్వప్న దర్శనం తర్వాత నా హృదయంలో బాధ చాలావరకు తగ్గింది. ప్రార్థించని సమయాలలో కూడా వచ్చి ఆదుకుంటున్న వారిని ఏమని పిలవాలి? నువ్వు కన్న తండ్రి భౌతికంగా దూరం అయ్యాడని బాధపడుతున్నావు, ఆయనను మేమే తీసుకెళ్లాము నీకు తండ్రి వలె ఎప్పటికీ మార్గదర్శకులము మేమే, నీ బాధ్యత మాదే అని భరోసా ఇచ్చారనిపిస్తుంది.

**-------- సద్గురు దేవా శరణం శరణం ---------**